# క్షేత్రస్థాయిలో వెళ్లి పంట నష్ట వివరాలను సేకరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర – చిత్తూరు : తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటను క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించి పంట నష్ట వివరాల అంచనాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ ఆదేశించారు.గురువారం తుఫాను సహాయ చర్యలు తుఫాను నష్టం గణనకు సంబంధించి జేసీ డా.ఎస్.వెంకటేశ్వర్, డి ఆర్ ఓ ఎస్.రాజశేఖర్ తో కలసి సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రతి రైతు యొక్క పంటను మండల, గ్రామ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పంట నష్ట గణన అంచనాలను సిద్ధం చేయాలని తెలిపారు. ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులను ఉదారంగా ఆదుకోవాలని, అందుకు అనుగుణంగా ఆర్ బి కే లను అనుసంధానం చేసుకుని వివరాలను సేకరించాలని తెలిపారు. వర్షాల కారణంగా పశువులకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా వ్యాక్సినేషన్, డీవార్మింగ్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ఇరిగేషన్ ట్యాంకులు, చెరువులకు నీరు చేరుతున్నందున నీటి నిల్వ సామర్థ్యాన్ని, ఆనకట్టలను నిరంతరం పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఎంపిడిఓ లు ఈఓపిఆర్డి లతో సమన్వయము చేసుకుని స్యానిటేషన్ పనులను పూర్తి స్థాయిలో నిర్వహించాలని డిపిఓ ను, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. ఆర్డిఓలు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తహశీల్దార్లతో సమన్వయము చేసుకుని ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, కాజ్ వే ల వద్ద నీటి ప్రవాహాన్ని, పారిశుధ్య పనులను పరిశీలించాలని తెలిపారు. పునరావాస కేంద్రాలకు వచ్చిన బాధితులకు అందవలసిన ఆర్థిక సహాయం నిత్యావసర సరుకులను అందించే ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాల కారణంగా పశువులను నష్టపోయిన రైతులకు సంబంధించిన నష్ట పరిహారాన్ని వెంటనే అందజేయాలని తెలిపారు. వర్షాల కారణంగా ఇప్పటికే చాలా వరకు చెరువులు, ప్రాజెక్ట్ లు 75% నిండి ఉన్నాయని, వచ్చే వారం మరోసారి వర్షం పడే అవకాశం ఉన్నందున పట్టణాల్లో, గ్రామాల్లోని చెరువులలో నీరు బయటకు వెళ్ళే చానళ్ళలో అడ్డంకులను తొలగించే ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలిపారు.

పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి మరియు మున్సిపల్ అధికారులు మండల అధికారులతో సమన్వయము చేసుకుని కాజ్ వేలు, కుల్వర్ట్ లు, బ్రిడ్జిల క్రింద నీరు పారే మార్గాలను శుభ్రం చేయాలని, చెరువుకట్టలు తెగే ప్రమాదం ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటికి మరమత్తులు చేయాలని ఈ విధులను ఆర్డిఓ లు ఎప్పటికప్పుడు సమీక్షిం చుకుని పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుంగనూరు, పలమనేరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో అటవీ ప్రాంతం అధికంగా ఉన్నందున నీరు అధికంగా ప్రవహించే అవకాశం ఉన్నందున రోడ్ల వద్ద గల కల్వర్టులను శుభ్రం చేయాలని తెలిపారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో మంత్రి రోజా



విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలో నింద్ర మండల పరిధిలో ప్రతి గ్రామంలో అడుగు అడుగునా ఘన స్వాగతం పలుకుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ప్రజలు సంతోషంగా పాల్గొం టున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజా హర్షం వ్యక్తం చేశారు నింద్ర మండలంలోని ఆరూరు సచివాలయం పరిధిలోని ఆరూరు ఎస్టీ కాలనీ-01, పాతా ఆరూరు, ఎస్టీ కాలనీ-02 నగర్, గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో గురువారం పాల్గొన్నారు. మహిళలు మంగళ హారతులు పట్టారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్షేమ కార్యక్రమాల అమలు పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దళారుల ప్రమేయం లేకుండా పటిష్టవంతంగా అమలు చేస్తు న్నట్లు తెలిపారు. రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా వైయస్సార్సీపి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్ర మాలు అమలు చెస్తున్నట్లు వివరించారు. దళిత, గిరిజన మరియు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబం సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ,వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు,మండలఅధికారులుసచివాలయసిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా చదరంగంలో తిరుపతికి చెందిన అక్కా, చెల్లెళ్లు ప్రతిభ

**- ఘనంగా సన్మానించిన మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి**



విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతికి చెందిన అక్క చెల్లెళ్ల కు మేయర్, కమీషనర్ ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపినారు.16వ ఆసియా స్కూల్స్ చదరంగం చాంపియన్షిప్ 2022 చరిత్రలో మొదట సారిగా భారతదేశానికి చెందిన తిరుపతి జిల్లా, తిరుపతికి చెందిన అక్క చెల్లెలు ప్రత్యేక ఘనత సాధించారు. డిసెంబర్ మూడో తేదీ నుండి పదవ తేదీ వరకు శ్రీలంక జరిగిన చదరంగం ఛాంపియన్షిప్లో మన దేశం తరఫున తిరుపతికి చెందిన టువంటి అక్క, చెల్లెళ్లు త్రిపురాంబిక, శ్రీ గురు వర్షిణి ప్రాతినిధ్యం వహించారు. అండర్ 11 బాలికల విభాగంలో ఛాంపియన్, రాపిడ్ విభాగాల్లో త్రిపురాంబిక రన్నర్ ఆఫ్ తో రెండు రజిత పతకాలు సాధించింది.అండర్ ఏడు బాలికల విభాగంలో ఛాంపియన్స్, బ్లిట్జ్, రాయ్యపిడ్ విభాగాల్లో మొత్తం మూడు స్వర్ణ పథకాలను కైవసం చేసుకుని సత్తా చాటింది. ఇరువురు దేశ కీర్తి ప్రతిష్టలను చాటి జాతీయ జెండాను శ్రీలంక గడ్డపై అక్కాచెల్లెళ్లు రెపరెపలాడించారు.ఈ సందర్భంగా తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఉదయం మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అం జలి ప్రత్యేక సన్మానం చేసి, అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్ర మౌలేశ్వర రెడ్డి, సూపర్డెంట్ రవి, గీతం స్కూల్ కరస్పాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఈపితో మారనున్న భారత విశ్వవిద్యాలయాల భవిత

**- మాజీ ఉపకులపతి ఆచార్య బాలవీరారెడ్డి**



విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: నూతన విద్యావిధానం - 2020 ద్వారా భారతదే శంలోని విశ్వవిద్యాలయ స్వరూప, స్వభావాలు పూర్తిగా మారబోతున్నాయని కర్నాటకలోని విశ్వే శ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య కె. బాలవీరారెడ్డి పేర్కొ న్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఎస్వీయూ సెనేట్ హాల్లో అధ్యాపకులకు ఎన్ఐఆర్ఎఫ్ (నేష నల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్) ర్యాంకులో అత్యుత్తమ గ్రేడ్ సాధించడమెలా .. అనే అంశంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యావిధానం ద్వారా విద్యార్థులకు మల్టీ డిసిప్లీన్ విద్య అందు బాటులోకి వచ్చిందన్నారు. 2035 నాటికి దేశంలో మూడు రకాల విశ్వవిద్యాలయాలు ఏర్పాటవు తాయని, బోధన, పరిశోధన, సమ్మిళిత విశ్వవిద్యాలయాలుగా అన్నీ రూపాంతరం చెందబోతు న్నాయన్నారు. బోధన, పరిశోధన డిగ్రీపొందే విద్యార్థులు పేటెంట్లు వంటి అంశాలపై ఎన్ఐఆర్ఎఫ్ లో మంచి ర్యాంకు పొందవచ్చని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎస్వీయూ రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీయూ బోధన సిబ్బందిలో భాగమైన అకడమిక్ కన్సల్టెంటులు కూడా పరిశోధన రంగంలో ప్రతిభ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్, న్యాక్ డైరెక్టర్ ఆచార్య ఎం. శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అండ్ డి డీన్ ఆచార్య ఎస్. విజయభాస్కర రావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలకు బాల్య వివాహాలే కారణం

**- న్యాయవాది రాజేశ్వరరావు**



విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : అనేక ఆరోగ్య సమస్యలకు మూల కారణం బాల్య వివాహాలని, ఆడ పిల్లలకు బాల్య వివాహాలు చేయడం వలన ఆడపిల్లలు ఆరోగ్యరీత్యా చాలా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని న్యాయవాది రాజేశ్వరరావు తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని వెలుగు కార్యాలయ సమావేశ గదిలో లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచారంలో భాగంగా ఈరోజు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయవాది రాజేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలని, అతి చిన్న వయసులో బాల్య వివాహాలు జరిగితే ఆరోగ్యరీత్యా చాలా సమస్యలు ఎదుర్కోవాలని తెలిపారు. అలాగే అధికంగా మూఢనమ్మకాలతో పల్లెల్లో ఎక్కువ ఇలాంటి జరుగుతాయని, అలాంటివి జరగకుండా చూసుకోవాలని తెలిపారు. లింగాధారిత తేడాలను ప్రజలకు వివరించి, పురుషులకు సరి సమానంగా మహిళలను చూడాలని, అలాగే పురుషులకు సమానంగా మహిళలు కూడా అన్ని అన్ని స్థాయిలలో ముందుకెళ్తున్నారని వివరించాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలన చట్టాల గురించి వివరించి, అందరికీ సరి సమానమైన విద్యా, హక్కులను కల్పించాలని తెలిపారు. న్యాయపరంగా ఏ సమస్యలు ఉన్న 15100 నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజేశ్వరరావు, ఏపిఎం మునయ్య, మాధవయ్య, లక్ష్మయ్య కమ్యూనిటీ కో- ఆర్డినేటర్లు, పారా లీగల్ వాలంటరీ, వెలుగు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర విజయవంతంకు కృషి చేసిన పెద్దలకు రజకులు కృతజ్ఞతలు



విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగిందని, జాతర విజయవంతంగా జరగడానికి కృషి చేసిన పెద్దలకు, అధికారులకు, ప్రముఖులకు, జాతర కమిటి సభ్యలకు రజకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు శాఖ అధికారులకు రజకుల తరపున పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రజక సంఘ నాయ కులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడాలేని విధంగా తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా ప్రతి ఏడాది నిర్వహిస్తారని తెలిపారు. ఈ జాతర జరిపే రజకులు భక్తి శ్రద్ధలతో జాతరను తరతరాల నుంచి రజకుల వంశకులే నిర్వహిస్తున్నారన్నారు. బుధవారం రాత్రి ఏడు గంగమ్మలు ముత్యాలమ్మ అమ్మవారికి చేరుకొని విశేషంగా పూజలు జరిపినట్లు తెలిపారు. జాతర వేడుకల్లో భాగంగా ఈ నెల 13, 14 తేదిలలో జరిగిన జాతర వేడుకల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా పరిపూర్ణంగా విజయవంతంగా చేశారని, ఇందుకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి, దేవస్థాన చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకి, పోలీస్ శాఖ సిబ్బందికి, ఏడు గంగమ్మ జాతర కమిటీ సభ్య లకు పేరుపేరునా హృదయపూర్వకంగా రజకులు ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ శాఖ అధికారికి రజకుల తరఫున పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక కమిటీ సభ్యులు గురవయ్య, బాలసుబ్రమణ్యం, వంశి, మునయ్య, ప్రతాప్, మహేష్, గోపాల్ పాల్గొన్నారు.

## సీఎం కబడ్డీపోటీల్లో జిల్లాస్థాయిలో మల్లాం యువకులు గెలుపు

**- సాయి రెడ్డి దాతృత్వంతో యువకులకు బూట్లు పంపిణీ**

విశాలాంధ్ర – చిట్టమూరు: సీఎం కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయిలో గెలుపొందిన మల్లాం యువకులు గెలుపొందిన యువకులకుసాయిరెడ్డి దాతృత్వంతో బూట్లు పంపిణీ. మండల పరిధిలోని మల్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి ఈ టి మాస్టర్ ఇరుకూరు వెంకటేశ్వర్లు కబడీ టీమ్ కోచ్ గా మల్లాం,గుమ్మలదిబ్బ,శ్రీనివాసపురంకి చెందిన యువ కులు జిల్లా స్థాయిలో జరిగిన సీఎం కబడి పోటీలలో గూడూరు నియోజకవర్గంలోని మల్లాం యువకులు జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించి జోనల్ స్థాయికి అర్హత సాధించినట్లు పిటి మాస్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. జోనల్ స్థాయిలో నగిరిలో శుక్రవారం జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొనే యువకులు మ్యాట్ మీద ఆట ఆడవలసి ఉండగా ఆటలో పాల్గొనే జట్టు కచ్చితంగా బూట్లు ధరించి ఆటలో పాల్గొనాలని నిబంధనలు కలవు దీంతో జోనల్ స్థాయిలో ఆడుతున్న యువకులు బూట్లు కొనుక్కునే స్తోమత లేక బూట్లు తీసి ఇవ్వవలసిందిగా మల్లాం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చిల్లకూరు సాయిరెడ్డిని కోరగా స్పందించిన సాయిరెడ్డి తన సొంత నిధులు పదివేల రూపాయలు వెచ్చించి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న కబడ్డీ టీం యువకులకు గురువారం మల్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూట్లు పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.అంతేకాక జోనల్ స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీల్లో కూడా విజయం సాధించి గూడూరు నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూపయ్య,పి ఈ టి వెంకటేశ్వర్లు,అధ్యాపకులు,శ్రీనివాసులు,గిరిబాబు తదితరులు ఉన్నారు.

## ఇంధన పొదుపుకై ఒక్క అడుగు వేద్దాం..!



**గోడ పత్రికలు ఆవిష్కరించిన ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : భవిష్యత్తు అందకారం కాకుండా. నిరంతర వెలుగులు అందించటం కోసం ప్రతి ఒక్కరు ఇధన పొదుపుకై ఒక్క అడుగు వేద్దామని తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ఇంధన పొదుపు అవగాహన కోసం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ ముద్రించిన గోడ పత్రికలను తుమ్మలగుంటలో గురువారం ఆవిష్కరించారు. ఒక్క వ్యక్తి ఒక్క యూనిట్ విద్యుత్తు ఆధా చేస్తే దేశ వ్యాప్తంగా 135 కోట్ల యూనిట్ల విద్యుత్ ఆధా అవుతుందని, తద్వారా భవిష్యత్తు ఆధాకారం లేకుండా ఉంటుందన్నారు. ప్రతి కుటుంబంలో విద్యుత్తు వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించి, ఇంధన పొదుపు కోసం ప్రయత్నం చేయాలన్నారు. గ్రామ పంచాయతీలలో వీధి దీపాలు పట్ట పగలు ఎక్కడా వెలుగకుండా చూడాలని ఆయా పంచాయతీల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మాదవరెడ్డి , విద్యుత్ శాఖ ఈఈ వాసురెడ్డి, డీఈ నరేంద్ర, ఏఈఈలు హరి, రజని, నాగరాజు, జనార్దన్, ప్రశాంత్ నాయక్ లు పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులను గుర్తించి మెరుగైన బోధన అందించాలి

విశాలాంధ్ర పెద్దపంజాణి : పెద్దపంజాణి మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను టిఎఆర్ఎల్ సమన్వయకర్త లోకనాథం గారు సందర్శించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భద్రాచలం, బెరపల్లి, లింగాపురం పాఠశాలలను తనిఖీ చేశారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సరైన స్థాయిలో సరైన బోధన చేయడం ద్వారా మరింత చురుకుగా అభ్యసనం చేస్తారని లోకనాథం గారు ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మంచి ఆటపాటలతో కృత్యాధార బోధన ఎంతో అవసరమని తెలియజేసారు. ఉపాధ్యాయులకు టాయ్ బేస్డ్ పెడగాజి ఎలా పాఠ్యాంశాలకు అనుసంధానం చేయాలో సూచించారు. ఈ పాఠశాలల యొక్క నివేదికను మండల విద్యాశాఖ అధికారి హేమలత గారికి సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి విషయ నిపుణులు హరిప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి



విశాలాంధ్ర – ఐరాల : తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల సమీపిస్తుండటంతో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఎన్నికల ప్రచారం పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు సూచన మేరకు ఐరాల మండలంలో ప్రారంభించడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా ఐరాల మండలంలోని ముదిగోళం సచివాలయం,ఎం పై పల్లి సచివాలయం, ఎం పై పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పుత్ర మద్ది ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మద్దిపట్లపల్లి ఎంపీపీ స్కూల్ తదితర ప్రదేశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో ఎమ్మెల్సీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి తరఫున సాయి కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఐరాల మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ బుజ్జి రెడ్డి, ముదిగోళం సురేందర్ రెడ్డి, చిగరపల్లి గణేష్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి, 35 యర్లం పల్లి ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి,ఆదినారాయణ రెడ్డి, హరీష్ రెడ్డి, సురేష్ రెడ్డి,హారున్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## వరదరాజ స్వామి ఆలయంలో ధ్వజ స్తంభ స్థాపన

విశాలాంధ్ర – ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత వరదరాజస్వామి వారి ఆలయము నందు రాజగోపురం కలసస్థాపన మరియు నూతన జీవ ధ్వజస్తంభ స్థాపన మరియు మహా సంప్రోక్షణ పూజా కార్యక్రమంలో భాగంగా గురువారం నిత్య కైంకర్యము, యాగశాల ఆరాధన, చతుస్థాన అర్చన హెరామం, మేఖల, శిఖరకుంభ, మహా పూర్ణాహుతి, కుంభ ఉద్వాసన, మహా కుంభ సంప్రోక్షణ, శ్రీ స్వామివారికి విశేష ఆరాధన, నివేదిన, మొదలగు పూజలు నిర్వహించడం జరిగింది, ఈ పూజాధి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు ఎం. ఎస్. బాబు శాసన సభ్యులు వినాయక స్వామివారిని దర్శిం చుకుని, వరదరాజ స్వామి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజలు హాజరయ్యారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , కార్యనిర్వహణధికారి వెంకటేశు అందజేశారు, ఈ కార్యక్ర మంలో,స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, మాజీ చైర్మన్ జగన్నాథ రెడ్డి, మణి నాయుడు, సీ.ఐ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ఉభయదారులు చిన్నారెడ్డి, రవి ప్రసాద్ ,గోపీనాథ్, రాజ్ కుమార్, సుధీర్,ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్టులో శ్రీవాణి దర్శనం టికెట్ల కౌంటర్ ప్రారంభించిన జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర – తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం శ్రీవాణి ట్రస్ట్ ఆఫ్ లైన్ టికెట్లు గురువారం నుంచి తిరుపతి ఎయిర్పోర్ట్ లోనే మంజూరు చేస్తున్నారు. తిరుపతి ఎయిర్పోర్ట్ లో ఏర్పాటు చేసిన ఈ కౌంటర్ ను జేఈవో వీరబ్రహ్మం శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం వీరబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ, శ్రీవాణి ట్రస్టుకు రూ 10 వేలు విరాళం ఇచ్చి టికెట్ కోసం రూ. 500 చెల్లించే భక్తులకు తిరుమలలో ఆఫ్ లైన్ టికెట్లు జారీ చేసేవారని చెప్పారు. దేశ విదేశాల నుండి శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తిరుపతి ఎయిర్పోర్ట్ లో శ్రీవాణి టికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే తిరుపతిలోని మాధవం గెస్ట్ హౌస్ లో శ్రీ వాణి ట్రస్ట్ టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎయిర్పోర్ట్ ,తిరుపతిలోని మాధవం గెస్ట్ హౌస్ లో శ్రీ వాణి టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేయడం వల్ల దాతలు ముందురోజు తిరుమలకు వెళ్ళి అవసరమైన పత్రాలు సమర్పించి టికెట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ కౌంటర్ల నిర్వహణకు ముందుకొచ్చిన హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు యాజమాన్యానికి జేఈవో కృతజ్ఞతలు తెలిపారు.టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎయిర్పోర్ట్ డీజీఎం టెర్మినల్ చంద్రకాంత్, కమర్షియల్ మేనేజర్ అవినాష్ టెర్మినల్ మేనేజర్ మణిదీప్,టీటీడీఐటివిభాగంజిఎంసందీప్హెచ్డిఎఫ్సిబ్యాంకుమేనేజర్శ్రీకాంత్రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో రజనీకాంత్

విశాలాంధ్ర – తిరుమల : ప్రముఖ తమిళ సూపర్ స్టార్ తన కుటుంబ సభ్యులతో గురువారం ఉదయం సుప్రభాత సేవలో తిరుమల శ్రీవారిని వారిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనార్థం బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్న రజినీకాంత్ శ్రీ పద్మావతి అతిథి గృహాల ప్రాంతంలోని టీఎస్ఆర్ అతిథి భవనంలో బస చేశారు. దర్శనార్థం శ్రీవారి ఆలయానికి చేరుకున్న రజనీకాంత్ కుటుంబ సభ్యులకు టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. రజనీకాంత్ శ్రీవారి దర్శనానికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న పలువురు అభిమానులు ఆలయం వెలుపలకు చేరుకుని ఆటోగ్రాఫ్లు తీసుకొని ఫోటోలు దిగారు.

## వినాయకుని సన్నిధిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర – ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంతోష్ రెడ్డి కానిపాకం విచ్చేశారు. వీరిని ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, బాలయ్య ఈవో వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు కోదండ పాణి, తవనంపల్లి ఎస్ఐ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నోటిఫికేషన్ ప్రకారం చట్టబద్ధంగా నియామకాలు

విశాలాంధ్ర – తిరుపతి : ఎలాంటి అవకతవకలకు తావులేదు.దళారుల మాట నమ్మి నిరుద్యోగులు మోసపోకండి అప్రమత్తంగా ఉండాలి.దళారులు ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని లేదా సిఫార్సులు చేస్తామని నమ్మ పలికితే నమ్మకండి. అట్టి వారిపై సమాచారము ఉంటే మాకు తెలియపరిస్తే కఠిన చర్యలుతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.హెచ్చరిక.జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర్ రెడ్డి ఐపీఎస్., గారు మాట్లాడుతూ ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ మరియు ఏ ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ప్రకారం పరీక్షలు మరియు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున మధ్యవర్తుల ద్వారా ఎలాంటి ఉద్యోగాలు పొందలేరని దళారీల మాటలు నమ్మకూడదని అలా మోసం చేసే వారిపై కఠిన చర్యలతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగులు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఉద్యోగాలకు చట్టబద్ధంగా నోటిఫికేషన్ ప్రకారం నియమకాలు జరుగుతాయని ఇందులో ఎలాంటి అవకతలకు తావు లేదన్నారు. అలాగే దళారుల మాటలు నమ్మి నిరుద్యోగులు మోసపోకూడదని అభ్యర్థుల వారి వారి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ నియమాకాలు ప్రభుత్వం చే నిర్వహించబడుతుందని అన్నారు.దళారులు , మధ్యవర్తులు లేదా సిఫార్సు చేస్తామని ఎవరైనా నమ్మపలికితే అలాంటివారి మాటలను నమ్మకూడదని ప్రభుత్వ ఉద్యోగాలకు నిష్పక్షపాతంగా నియామకాలు జరుగుతాయని తెలిపారు. ఎవరైనా మోసం చేస్తున్నారని తెలిస్తే అట్టివారు జైలు పాలు కాక తప్పదని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ప్రజలకు న్యాయస్థానాలలో గల ఉద్యోగాల భర్తీ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగార్థులు అందరికీ డిసెంబర్ నెల 21వ తేదీ నుంచి 2023వ సంవత్సరం జనవరి రెండు వ తారీకు వరకు స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు, ఫీల్డ్ అసిస్టెంట్, ఎక్జామినర్, కాపీయిస్ట్ రికార్డ్ అసిస్టెంట్, డ్రైవరు, ప్రాసెస్ సర్వరు మరియు ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాల భర్తీకి నియామకాలు జరగబోతుంది. ఇక్కడ కూడా ఎలాంటి అవకతలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా గౌరవ కోర్టు వారి పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా గౌరవ హైకోర్టు వారి సూచన మేరకు అభ్యర్థులకు వారి తల్లిదండ్రులకు మరియు సాధారణ ప్రజలకు ముఖ్యంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి న్యాయస్థానాలలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి భారీ మొత్తంలో వసూలు చేస్తూ కొందరు అసాంఘిక వ్యక్తులు మోసగాళ్లు సమాజంలో ప్రజలనుమోసం చేస్తున్నట్లు గా హైకోర్టుకు తెలిసింది. సాధారణ ప్రజలను మరియు ముఖ్యంగా అభ్యర్థులను అప్రమత్తం చేస్తూ ఇటువంటి మోసగాళ్లు బారిన పడకుండా ఉండాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీ.పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., ఒక ప్రకటన లో తెలిపారు.

## డప్పు కళాకారుల సంఘం గుర్తింపు కార్డులు పంపిణీ



విశాలాంధ్ర – ఎర్రవారిపాలెం : దళిత డప్పు కళాకారుల సంఘం ఎర్రావారిపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో దళిత డప్పు కళాకారులకు సంఘం గుర్తింపు కార్డులను మండల తహశీల్దార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాహశీల్దార్ గారు మాట్లాడుతూ నిజమైన డప్పు కళాకారులకు ప్రభుత్వం నుండి పెన్షన్, గుర్తింపు కార్డులు, వాయిద్య పరికరాలు ,దుస్తులు వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో, వారిని చైతన్య పరచడంలో దళిత డప్పు కళాకారుల సంఘం ముందుండి పోరాడడమే కాకుండా మరిన్ని సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు దళిత డప్పు కళాకారులకు అందించడంలో ఎర్రావారిపాలెం మండల కమిటీ ముందుండి కృషి చేయడం అభినందనీయమని ఈ సందర్భంలోనే ప్రతి ఒక్కరికి గుర్తింపు కలిగించే విధంగా సంఘము నుంచి గుర్తింపు కార్డు ఇవ్వడం అనేది అభినందనీయమని ప్రత్యేకం గా దళిత డప్పు కళాకారుల సంఘానికి, మండల కమిటీకి అభినందనలు తెలియజేశారు .ఈ సందర్భంగా దళిత డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనాసి వెంకటరమణ మాట్లా డుతూ 2017 నుంచి ఈ రాష్ట్రంలో గాని ప్రత్యేకించి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గ్రామ గ్రామాన ప్రతి మండలంలో స్వచ్ఛందంగా తిరిగి కళాకారులను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేయడంలో దళిత డప్పు కళాకారుల సంఘం ముందుండి పోరాడుతుందని తెలియజేశారు .మండల కార్యదర్శి పాటూరి రెడ్డప్ప ,అధ్యక్షుడు మనోహర్ మాట్లాడుతూ ఈ మండలంలో దళిత, గిరిజన గ్రామాలు లలో ఉన్న సమస్యలను అలాగే స్మశాన వాటికల కోసం త్రాగునీరు ఇతర మౌలిక వసతుల గురించి దళిత డప్పు కళాకారుల సంఘం ప్రత్యేకమైన దృష్టి పెట్టి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు మండలంలో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు దళిత డప్పు కళాకారుల సంఘం చేసే కృషిని మెచ్చుకుంటూ ప్రత్యేకమైన అభినందనలు కూడా తెలియజేసే సందర్భాలు అనేకమని మరిన్ని సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల ఏర్పాటు చేయడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అలాగే ప్రభుత్వం కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పి.రవీంద్ర ,బొజ్జయ్య ,కె.సిద్ధరామయ్య డి.మురళి, డి.సుబ్రహ్మణ్యం 50 మంది డప్పుకళాకారులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఫ్యూచర్ ఫిల్మ్ ప్రారంభం



విశాలాంధ్ర – తిరుపతి : డ్రీం రీల్స్ సమర్పణలో నూతన నటీనటులతో ,శ్రీ సాయికళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీచర్ ఫిల్మ్ మొదలైనది.చిత్రం పూజా కార్యక్రమం లో ఫౌండేషన్ అధినేత, నటులు మధుసూధన గారు క్లాప్ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దర్శకులు-నటుడు షరీఫ్,డీఓపి కార్తిక్,షబ్బీర్,తారాగణం-సుమన్,లిఖిత,రమ్య,రూపేష్ పాల్గొన్నారు.

## మౌలానా ఆజాద్ పెలోషిప్స్ ని యధా విధిగా కొనసాగించాలి




విశాలాంధ్ర – గూడూరు : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి శశి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గూడూరులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో గురువారం ధర్నా కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. శశి కుమార్ మాట్లాడుతూకేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రెండవసారి వచ్చిన తర్వాత విశ్వ విద్యాలయాల్లో మైనారిటీ విద్యార్థుల పట్ల చిన్న చూపు చూస్తోందన్నారు. అందులో భాగంగానే ఎప్పటి నుంచో ఉన్నా సెంట్రల్ యూనివర్సిటీలలో మౌలానా ఆజాద్ ఫేలో షిప్ ని రద్దు చేయడం వల్ల మైనారిటీ వర్గాల విద్యార్థులు ముస్లిం, క్రిస్టిన్, బౌద్దిస్ట్, జైన్, సిక్కుల విద్యార్థులు పీహెచ్ డీ చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. ఇది కేవలం దేశంలో రాజకీయ కుట్రతో చేస్తున్నా రని, హిందువుల ఓట్ బ్యాంకుని తమకు అనుకూలకంగా మార్చుకోవడానికి, యూనివర్సి టీలలో కులాలు, మతాల పేరుతో చిచ్చు పెట్టి దేశ ఐక్యతను దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దారు ణ ఘటనలను చూస్తూ ఊరుకోమన్నారు. యథా తథంగా మౌలానా ఆజాద్ పీహెలొషిప్ ను కొనసాగించకపోతే ఉద్యమాన్ని దేశావ్యాప్తంగా ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యా ప్తంగా కూడా పెండింగ్లో ఉన్న ఫీజు రేయింబర్స్మెంట్స్ని కూడా విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ హాస్టల్లో ప్రస్తుత రేట్లకు అనుగుణంగా మెనూ చార్జీలుపెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర నాయకులు బాలాజీహేమంత్,మధుకర్,నరేష్,సురేశ్,బాబు, కిరణ్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులో పడి తల్లి బిడ్డల మృతి

విశాలాంధ్ర– ఓజిలి: మండలంలోని పుణ్యాపల్లి పంచాయతీ కొత్తపేట గిరిజన కాలనీకి చెందిన తల్లి ఇద్దరు బిడ్డలు చెరువులో పడి గురువారం చనిపోయినట్లు స్థానికులు తెలియజేశారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు కొత్తపేట గ్రామానికి చెందిన కోట్లపాటి రమేష్ భార్య సునీత(32) తన కూతురు వైష్ణవి(9) కొడుకు వరుణ తేజ( సంవత్సరం ఆరు నెలలు) లను వెంటపెట్టుకుని కొత్తపేటకు సమీపంలో ఉన్న చెరువులోనికి బట్టలు ఉతికేందుకు వెళ్లారు కొడుకు వరుణ్ తేజ్ ను దూరంగా కూర్చోబెట్టి తల్లి సునీత నీటిలోనికి దిగి బట్టలు ఉతుకుతుండగా కొడుకు వరుణ్ తేజ చెరువులోని దిగి నీళ్లలో మునిగిపోతు ఉండడంతో గమనించిన కొడుకును రక్షించు కునేందుకు తల్లి సునీత కూడా నీటిలోకి దిగడంతో ముని గిపోయింది అలాగే కూతురు వైష్ణవి కూడా నీటిలోనికి దిగ డంతో మునిగిపోయి చనిపోయినట్లు స్థానికులు తెలియజే స్తున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియవలసి ఉంది ఈ విషాదమైన సంఘటన కొత్తపేట గ్రామంలో జరగడంతో ఆ గ్రామం ప్రజలు, బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపో యారు ఈ విషయంపై ఓజిలి ఎస్ఐ ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

## అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు త్యాగం మరువలేనిది: కలెక్టర్

**విశాలాంధ్ర - చిత్తూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కొరకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు సేవలు మరువ లేనిదని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ తెలిపారు.గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు, జార్జిటౌన్, అణ్ణాపిళ్ళే వీధిలోని 165వ నంబరు ఇంటిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని, ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో సబర్మతి ఆశ్రమంలో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించారని, చాలా మామూలుగా ప్రారంభమైన ఈ నిరాహార దీక్ష క్రమంగా ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించాయని తెలిపారు. రోజురోజుకూ ఆరోగ్యం క్షీణిస్తూ ఉన్నా, శ్రీరాములులో మనోధైర్యం మాత్రం మరింత పెరుగుతుండేది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బసారని తెలిపారు. జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి డిఆర్ఓ ఎన్. రాజశేఖర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి రబ్బానీబాషా, బి సి కార్పొరేషన్ ఈ డి సుబ్రహ్మణ్యం, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి నరసింహులు, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులను ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** మాండూస్ తుఫాన్ ప్రభావంతో నిరాశ్రయులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని మండల తహసీల్దార్ అమర్నాథ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొటార్వేడు, ఎల్ఆర్ పేట గ్రామాల్లో వరదబాధితులకు వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఎంపీడీవో మోహనమురళీ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నష్ట పోయిన ప్రతి ఇంటికి, ప్రతి సెంటు భూమిక పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం తుఫాన్లో ఇళ్లు దుస్థితికి చేరుకున్న వారికి రూ. 3వేళ 2వందల చొప్పున నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మురగయ్య, విజయ, శీలారాణి పలువురు పాల్గొన్నారు.

## వెదురుకుప్పంలో పెరటికోళ్ల పంపిణీ

**విశాలాంధ్ర-వెదురుకుప్పం:** మండలంలోని వెలుగు శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ తో 100 యూనిట్లు పెరటికోళ్ల పంపిణీ ని జెడ్పిటిసి సభ్యులు సుకుమార్ ప్రారంభించారు. ఒక్కో యూనిట్ 11కోళ్లు 3000రూపాయిల ధరతో డ్వాక్రామహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ పనులు చేసుకుంటూ అదనంగా పెరటికోళ్లు పెంచుకుని ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశ్యం తో ఈ పథకం అమలుచేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుల్లారెడ్డి,ఎపియం కవిత,సీసీలు దేవపుత్ర,కళావతి,సంఘమిత్రలు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

**విశాలాంధ్ర - పలమనేరు :** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పలమనేరు పట్టణంలోని 1వ వార్డులో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా... భాషా సం యుక్త రాష్ట్రాల కోసం పాటుపడి ఆంధ్ర రాష్ట్ర అవతరణలో అమరజీవిగా పొట్టి శ్రీరాములు చేసిన సేవలు చిరస్మర ణీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ బి సి కుట్టి,బ్రహ్మ య్య,ఖాజా పీర్, సుబ్రహ్మణ్యం గౌడ్, మదన్,నాగరాజు, గిరి సుధాకర్, శ్రీధర్, అములు,వీరప్ప, కోటి,శ్యామ్, వాసు,శ్రీనివాసులు,లోకేష్,సుబ్రహ్మణ్యం,సాధిక్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## 26,1వ వార్డుల్లో మన రాష్టానికి ఇదేం కర్మ

**విశాలాంధ్ర - పలమనేరు :** పలమనేరు మున్సిపల్ పరిధిలోని 26,1వ వార్డులలో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందిస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా తెలుగుదేశం పార్టీని ఆదరించి అధికారంలోకి తెచ్చుకోకపోతే భావితరాల భవిష్యత్తు అంధకారమవుతుందని నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆర్ బి సి కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడు, గిరి,నాగరాజ్, బ్రహ్మయ్య, ఖాజా, శ్రీధర్, మదన్, వాసు, అమ్ములు,శ్రీనివాసులు,సుబ్బు, విజయ్, శ్యామ్, కోటి,వీరప్ప, సుధాకర్, లోకేష్, సుబ్రహ్మణ్యం, సాదిక్, భాస్కర్, నాయకులు కార్యకర్తలతో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన ఏఎంసి పాలకవర్గం

**విశాలాంధ్ర - బంగారుపాళ్యం:** బంగారుపాళ్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం కొలువుదీరింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బంగారుపాళ్యం మండలం రాగి మానుపెంట పంచాయతీకి చెందిన మాజీ మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ నారే సోమశేఖర్ ప్రమాణ స్వీకారం చేయగా వైస్ చైర్మన్ గా బంగారుపాళ్యం కు చెందిన సీనియర్ మైనారిటీ నాయకుడు సర్దార్ మరియు పాలకవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా నారే సోమశేఖర్ మాట్లాడుతూ పార్టీ పట్ల నిబద్ధత ఉన్న వారికి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. తనపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ మరియు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీ,చిత్తూరు పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాహుల్ రెడ్డి, హేమంత్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, మాజీ ఎంపీపీ సుగుణాకర్ రెడ్డి, ఐరాల మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, చలపతి రెడ్డి,సురేష్ రెడ్డి,తవనంపల్లి హరి రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి కరీం, బాబు రెడ్డి, బంగారుపాళ్యం ఎంపీపీ అమరావతి, శిరిష్ రెడ్డి,సుగుణాకర్ రెడ్డి,శరత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,డాబా దొరస్వామి,ప్రభు నాయుడు, పులివెందుల సురేష్, మహేష్, ఎంబి కృష్ణ మూర్తి,జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,వాణిప్రియ, శ్రీ హరి, కృపాసాగర్ రెడ్డి, మండల కోఆప్షన్ అన్ను,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఈశ్వర్ రెడ్డి విజయ్,ప్రియా, కృష్ణమూర్తి,శిల్పా,రామచంద్ర,పొన్నేసుధాకర్, మంజునాథ్,మోహన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## 17న మద్యం కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం

**విశాలాంధ్ర - పుంగనూరు:** పుంగనూరు ఎస్ ఈ బి స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన 39 వాహనాలను ఈనెల 17వ తేదీన ఎక్సైజ్ స్టేషన్ ప్రాంతంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఈబీ ఇన్స్పెక్టర్‌సీతారామిరెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు బహిరంగ వేలంలో పాల్గొనాల్సినవారు5000రూపాయలు డిపాజిట్ చెల్లించి ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని కోరారు.

## భీమగానిపల్లి సచివాలయాన్ని సందర్శించిన ఎంపీపీ భాస్కర్ రెడ్డి

**విశాలాంధ్ర - పుంగనూరు:** మండల పరిధిలోని భీమ్ గాని పల్లి పంచాయతీ పరిధిలో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షం వలన పలు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రత్యేక చర్యలు చేపట్టడం కోసం మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి సచివాలయనీ సందర్శించి రికార్డులను పరిశీలించి సచివాలయ పరిధిలో పనిచేసే అధికారులతో సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసి సంబంధిత అధికారులకు పంపాలని కోరడం జరిగింది ముఖ్యంగా సచివాలయ పరిధిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు సచివాలయం ద్వారా ప్రజలకు అందే సేవలు అన్నిటిని ప్రజలకు వివరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సీతారామ పంచాయతీ కార్యదర్శి విఆర్ఓ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విలేకరులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోండి

**సత్యవేడు ప్రింట్ మీడియా అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు**

**విశాలాంధ్ర- సత్యవేడు:** సత్యవేడులో చలామణి అవుతున్న నకిలీ విలేకరులను గుర్తించి వారిపై చట్టపర తీసుకోవాలని సత్యవేడు ప్రింట్ మీడియా అసోసి యేషన్ సభ్యులు స్థానిక ఎస్సై పురుషోత్తం రెడ్డికి ఫిర్యాదు చేశారు .గురువారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ పురుషోత్తమ రెడ్డిని ప్రింట్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు కలిసి ఈ మేరకు నకిలీ విలేకరుల బెడదను వివరిం చారు.సత్యవేడు పట్టణంలో గత కొంతకాలంగా నకిలీ విలేకరుల ముసుగులో కొందరు చలామణి అవుతున్నారు. సాధారణంగా ఒక పత్రికలో పనిచేసే మండల రిపోర్టర్లకు పత్రికా యాజమాన్యం సిఫారసు మేరకు సంబంధిత జిల్లా కలెక్టర్ అక్రిడేషన్ కార్డు ఇవ్వడం జరుగుతోంది. ఒకవేళ కొన్ని కారణాలవల్ల అక్రిడేషన్ రానిపక్షంలో యాజమాన్యం గుర్తింపు కార్డు ఇవ్వడం సాధారణంగా జరుగుతోంది.పైగా ప్రభుత్వం గుర్తించి రిజిస్ట్రేషన్ అయిన వార్తా పత్రికల ప్రతినిధులు రిపోర్టర్లుగా పనిచేస్తుంటారు. ఇవేవీ లేకుండా కొందరు నకిలీల ముసుగులో విలేఖలుగా పనిచేస్తున్నట్టు సభ్యులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో నకిలీ విలేకర్ల వల్ల రిజిస్ట్రేషన్ జరిగే ప్రభుత్వం గుర్తించిన వార్తా పత్రికల రిపోర్టర్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు.పైగా పత్రికా రంగంలో పనిచేయని కొందరు ప్రెస్ స్టిక్కర్స్ వాహ నాలపై అతికించి నడుపుతున్నట్టు పేర్కొన్నారు. వీటిపై సమగ్రంగా విచారించి నకిలీ విలేకరులను గుర్తించి చట్టపర చర్యలు తీసుకోవడంతో పాటు నకిలీ స్టిక్కర్లతో నడుస్తున్న వాహనాలను తనిఖీ చేసి వాటిని తొలగించాలని కోరారు. దీనిపై ఎస్సై పురుషోత్తం రెడ్డి స్పందిస్తూ విచారించి అవసర మైన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు ప్రింట్ మీడియా అసోసియేషన్( ప్రెస్ క్లబ్) అధ్యక్షుడు రామచంద్రయ్య,గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్య క్షులునాగరాజు, కార్యదర్శిసోమురెడ్డి, సభ్యులు సలీం భాష, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్లపై అసత్య వార్తలు రాస్తే అంతుచూస్తాం

**-4లక్షల మందితో రామోజీ రావు ఇంటిపై ముట్టడి తప్పదు**

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** వలంటీర్లపై అసత్య కథనాలు రాస్తే రామోజీరావు అంతు చూస్తామను వలంటీర్లు హెచ్చరించారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ఈనాడు పత్రికలను చింపి వంద మంది వలంటీర్లు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా పని చేస్తున్న వలంటీర్లపై చంద్రబాబు చేతిలో కీలుబొమ్మ అయిన రామోజీరావు అసత్య కథనాలు రాస్తూ, చులకన భావంతో చూస్తున్నారని అన్నారు. రామోజీరావు గుర్తించుకో నీవు. నీ కోవర్టు చంద్రబాబు పెట్టుకున్న జన్మభూమి కమిటీ మెంబర్లు కాదు మేము, స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇస్తున్న గౌరవ వేతనాన్ని తీసుకుంటున్నామని, జన్మభూమి కమిటీలా అక్రమాలకు పాల్పడ లేదని. హెచ్చరించారు. నీ రాతలు మారకు పోతే, నీ తల రాతను మార్చేందుకు 4 లక్షల మంది వలంటీర్లు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఇప్పటికే నీ సంస్థలు ఒక్కొక్కటి మూత పడుతున్నాయని. ఈనాడుకు పత్రికకు అలాంటి దుతితి తలెత్తకుండా చూసుకో లేక పోతే ఈనాడు కంపెనీ కూడా మూత పడేలా చూస్తామన్నారు. చంద్రబాబుతో పాటు రామోజీరావు అంతు చూసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. వలంటీర్ల వ్యవస్థ అంటే మోసం చేసే చిట్ఫండ్ఆంటిది కాదన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి కరోనా మహమ్మారి తో ప్రజల కోసం పోరాటం చేసిన ఘనత వలంటీర్లదని గుర్తు చేశారు. పేపర్ ఉందని అసత్య కథనాలు రాస్తుంటే ఊరుకోబోమని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వలంటీర్లు కలసి రామోజీ రావు ఇంటి ముట్టడికి సిద్దపడాలని పిలుపునిచ్చారు. మీ డ్రామా కథనాలు చంద్రబాబుతో పెట్టుకో జగనన్న పెట్టిన సంక్షేమ వారధులతో కాదని మండి పడ్డారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కళత్తూరు నారాయణస్వామి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక మీలాంటి యల్లో మీడియాలు ఎగసి పడుతున్నాయని వాటికి కూడా త్వరలో గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. అనంతరం ఈనాడు దిన పత్రికను చింపి పారబోశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ (సర్పంచ్) ధనంజయవర్మ, వలంటీర్లు పలువురు పాల్గొన్నారు.

## తాగునీరు సౌకర్యం కల్పించండి: సిపిఐ

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** కార్వేటినగరం మండలం అన్నూరు పంచాయతీ అల్లా గుంట మెయిన్ రోడ్డు బస్ స్టాప్ సమీపంలో నివాసం ఉంటున్న కుటుంబాలకు తాగునీటి సౌకర్యం లేక 15 రోజులుగా అవస్థలు పడుతున్న సచివాలయ కార్యదర్శి పంచాయతీ వారు పట్టించుకో లేదని వారు ఆరోపించారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జీడి నెల్లూరు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి మార్కండేయ మాట్లాడుతూ గత 15 రోజులుగా మోటార్ పోరు మరమ్మతు గురికావడంతో నీటికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు పక్కనే ఉన్న చేతి బోరులో రంగు నీళ్లు వస్తుందని వివరించారు. ఇకనైనా సంబంధిత అధికారులు మరమతకు గురైన బోర్లను బాగు చేసి గ్రామస్తులకు తాగునీరు అందించాలన్నారు. అనంతరం సచివాలయ కార్యదర్శి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో లవకుశ, కిరణ్ కుమార్, రవిచంద్ర, ఝాన్సీ, వినోద్, మేరీ పాల్గొన్నారు.

## ఇరువారంపల్లె సచివాలయంను సందర్శించిన ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్

**విశాలాంధ్ర - ఐరాల :**చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు జడ్పీ సీఈవో సూచన మేరకు ఐరాల మండ లంలోని ఇరు వారం పల్లె సచివాలయంను, నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎంపీపీ పాఠశాలను ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ గాంధీరెడ్డి సందర్శించడం జరిగింది. మొదటగా ఇరు వారం పల్లె సచివాలయం సందర్శించి సచివాలయ సిబ్బందికి మరియు వాలంటీర్లకు బాల్య వివాహాల గురించి మరియు జెండర్ క్యాంపెయిన్ గురించి అలాగే రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. అలాగే సచివాలయ పరిధిలోని నీటి సాంద్రత పరీక్ష గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం నాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు బాల్యవివాహాల గురించి, వాటి చట్టాల గురించి, చైల్డ్ వెల్ఫేర్ నెంబర్స్ గురించి, జెండర్ క్యాంపెయిన్ గురించి, రక్తహీనత గురించి మరియు దిశ యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఫాస్ట్ ఫుడ్స్, పిజ్జాలు, బర్గర్లు, పానీ పూరీలు వంటి ఫాస్ట్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. తద్వారా రక్తహీనతకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని తరువాత మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు. పాఠశాలలో డ్రాప్ అవుట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ అఫ్రిన్, ఏఎన్ఎం ప్రేమ, ఎంఎల్‌హెచ్‌పి అర్చన, మహిళా పోలీస్ వీణ, డిజిటల్ అసిస్టెంట్ అఖిల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్, వీఆర్వో మణి,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో మరో బ్యాంకు ప్రారంభం

**-సామాజిక వసతుల కల్పనలో మరో మెట్టు**

**విశాలాంధ్ర- సత్యవేడు:** పరిశ్రమల ఏర్పాటుతో పాటుసామాజిక వసతుల కల్పనకూపెద్దపీట వేస్తూ పారిశ్రామిక నగరంగా శ్రీసిటీ వేగంగా ముందుకు సాగుతోంది. ఈ కోవలో ఇప్పటికే మూడు బ్యాంకులను కలిగివున్న శ్రీసిటీలో, బుధవారం మరో కొత్త బ్యాంకు ప్రారంభమైంది. దేశంలోని ప్రైవేట్ బ్యాంకులలో మూడవఅతిపెద్దదైనయాక్సిస్ బ్యాంక్ తన శాఖను ఇక్కడ నెలకొల్పింది. సెజ్‌కస్టమ్స్ స్పెసిఫైడ్ ఆఫీసర్ మధుబాబు, శ్రీసిటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నాగరాజన్, ఇతర ప్రముఖుల సమక్షంలో బ్యాంక్ ఎగ్జి క్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.చక్రవర్తి బ్రాంచ్ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. కార్మికులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అనుకూలంగాశ్రీసిటీ ట్రేడ్ సెంటర్‌కు ఎదురుగా షాపింగ్ ఆర్కేడ్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ లో దీనినిఏర్పాటు చేశారు.కాగా, యాక్సిస్ బ్యాంక్ కాకుండా ఇప్పటికే శ్రీసిటీలోస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంకులు గత కొన్నేళ్లుగా సేవలు అందిస్తున్నాయి. సులభతర వాణిజ్యంలో భాగంగా కస్టమ్స్ డ్యూటీని వసూలు ప్రత్యేక కౌంటర్‌సేవనుకూడాస్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తోంది. సెజ్ పరిధిలోని అన్ని పరిశ్రమలకు సమీపంలోనేకలెక్షన్ కౌంటర్ అందుబాటులో ఉండడం చాలా సౌకర్యవంతంగా మారింది పలు రకాలరుణ సదుపాయాలు లభిస్తోంది. ఈ ప్రాంతంలోని గ్రామీణ జనాభా ఆర్థికాభివృద్ధికి ఈ బ్యాంకింగ్ సేవలు ఎంతగానో దోహదపడతున్నాయి.

## అమరజీవికి ఘన నివాళి

**విశాలాంధ్ర - వి. కోట:** భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి ని పురస్కరించుకుని గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల ఎంపిపి యువరాజ్, సింగిల్ విండో చైర్మన్ దవనం భక్తవత్సలం, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి ఛైర్మన్ అమర్నాథ్ లు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, ఎంఈవో చంద్రశేఖర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రేష్ కుమార్ యాదవ్, జవునిపల్లి చలపతి, నక్కనపల్లి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సారథులు, కన్వీనర్లతోనే వైసిపి గెలుపు ఖాయం

**విశాలాంధ్ర- పులిచెర్ల- కల్లూరు:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం మేరకు గృహ సారథులు, కన్వీనర్లతోనే రాబోవు ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో వైసిపి గెలుపు ఖాయమని స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ .ఎస్ రెడ్డి ప్రకాష్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ సచివాలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ గెలుపు కోసం ముఖ్యమంత్రి ఎంపిక చేసిన గ్రామ సారథులు, సచివాలయం కన్వీనర్లు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. గృహ సారథులు , కన్వీనర్లు రాష్ట్ర ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా నూతనంగా గ్రామ సారథులను, కన్వీనర్లను నియమి స్తున్నామన్నారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడే కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని అన్నారు. రాజకీయంగా అవగాహన ఉన్నవారికి గృహ సారథులు, కన్వీనర్లు గా నియమించే అవకాశం కల్పించాలని, 15 రోజులు వ్యవధి లో 50 కుటుంబాలను క్లస్టర్ గా ఎంపిక చేసి అన్ని కుటుంబాలను సారథులు, కన్వీనర్లు కలిసి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును పరిశీలించాలన్నారు. గృహ సారథులు కూడా అదే క్లస్టరుకు చెందిన వారై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ ఏ షూకూర్, ఎంపీటీసీలు రెడ్డి అహ్మద్, మంజుల, వైసీపీ నాయకులు షౌకత్, బొక్కసంవిజయ్ కుమార్, కొండ మురళి ,ఆనంద నాయుడు, మహ మ్మద్ రఫీ,షఫీ, షాహినా,వైసిపి నాయకులు ,కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- టిడిపి ఇన్చార్జి చిట్టిబాబు నాయుడు**

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని జీడి నెల్లూరు టిడిపి ఇంచార్జ్ భీమినేని చిట్టిబాబు నాయుడు అన్నారు. గురువారం కార్వేటి నగరంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి గురువారం చంగ్రలాయ్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చిట్టి బాబు నాయుడు మాట్లాడు తూ టిడిపి ప్రభుత్వం హయాంలో, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా కార్లు రాయితీపై మంజూరు చేయడం, ఎస్సీ ఎస్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని, ఇప్పుడున్న ఈ వైసీపీ ప్రభుత్వం వారికి ఎటువంటి పథకాలను ప్రవేశపెట్టలేదని ఆరోపించారు. వైసీపీ ప్రజా వ్యతిరేక పాలనపై ఇంటింటికి కరపత్రాలను పంపిణీచేశారు. అదేవిధంగా నిరుద్యోగ భృతి లేకపోగా, నిరుద్యోగులకు మూడున్నర సంవత్సరం పూర్తికావస్తున్న ఒక్క డీఎస్సీని కూడా ఏర్పాటు చేయలేకపోవడం దారుణం అన్నారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన ఓటర్లు టిడిపి పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, మాజీ డిఎల్డిఏ చైర్మన్ తిరుమల నాథ్, జిల్లా తెలుగు రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వర రాజు, రాష్ట్ర మైనారిటీ మీడియా కోఆర్డినేటర్ పర్వేజ్, జీడి నెల్లూరు బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, నాయకులు ముజీబ్, నౌషాద్, దస్తగిరి, చందాని, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు. ఇదేమి కర్మ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చిట్టి బాబు నాయుడు.

## మణికంఠేశ్వర స్వామికి పంచలోహ కారణం విరాళం

**విశాలాంధ్ర - ఐరాల :** స్వయంభు వరసిద్ధి వినాయక స్వామివారి అనుబంధ దేవాలయమైన శ్రీ మణికం ఠేశ్వర స్వామి వారి దేవాలయం స్వామివారికి పంచలోహపు ఇత్తడి మకర తోరణం విరాళం సుమారు విలువ 95,000/- రూపాయలు, దాత - శ్రీ మోహన్ రాజ్ , సప్తగిరి హెూటల్స్ రంగంపేట తిరుపతి హైవే వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , మరియు కార్య నిర్వహణధికారి శ్రీ వెంకటేశు , ఆలయ ఏఇఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్, తదితరులు ఉన్నారు.

## ప్రజల్లో పారిశుధ్య అవగాహనకు క్లాప్ కార్యక్రమం

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** రాష్ట్రంలోని పట్టణాలను చెత్త రహితం చేసి స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ క్లీన్ ఏపీ (క్లాప్) కార్యక్రమాన్ని ఉద్యమ స్థాయిలో చేపట్టేలా మునిసిపల్ యంత్రాంగాన్ని సన్నద్ధం చేసింది. రాష్ట్రంలోని 125 మునిసిపాలిటీల్లో అమలు చేస్తున్న క్లాప్ కార్యక్రమానికి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శ్రీకాళహస్తిలో క్లాప్ అవగాహన కార్యక్రమం ఈ నెల 12 నుంచి 18వ తేది వరకు చేపట్టింది. ప్రతి ఇంటికి మూడు డస్ట్ బిన్లు ప్రతి ఇంటికి మూడు వేర్వేరు రంగుల డస్ట్ బిన్లను మునిసిపాలిటీలు సరఫరా చేస్తాయి. తడి, పొడి..హానికర చెత్తలను వేర్వేరుగా అందులో వేసేలా ప్రజలకు అవగాహన కల్పిస్తాయి. ఇందులో వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లను భాగస్వామ్యంతో మునిసిపల్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12, 13 తేదీల్లో శానిటేషన్ సచివాలయ సెక్రటరీలు ప్రతి ఇంటికి 3 బిన్స్ సర్వే నిర్వహించి ప్రజలు తమ చెత్తని వారికి పంపిణీ చేసిన 3 రకాల చెత్త బుట్టలలో వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందచేయవలసినదిగా ఆదేశించారు. పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరప్రతాలు పంపిణి చేశారు. ఈ నెల 14న పొదుపు సంఘాల మహిళలతో కలిసి తమ వార్డులలో మీటింగులు నిర్వహించి చెత్తను వేరు చేసి ఇవ్వడం వలన గల ప్రయోజనాలను తెలియజేశారు. ఈ నెల 15న విద్యార్థులకు అవగాహన కల్పించుటకు పాఠశాలలో పెయింటింగ్, ఏస్సే రైటింగ్, చెత్త నుండి బొమ్మలు చేయడం వంటి పోటీలు నిర్వహించారు. ఇలా చెత్త నిర్వహణలో ప్రజలు తమ వంతు భాద్యతగా చెత్తనువేరుచేసిఇవ్వాలని,బహిరంగప్రదేశములలో,కాలువలోచెత్తపారువేయరాదని ససూచించారు.

## వరద బాధితులకు నిత్యవసరాల సరుకులు పంపిణీ

**విశాలాంధ్ర - పుంగనూరు:** మండలంలో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షంతో భీమ్ గాని పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న లక్ష్మీపురం కాలనీ వరద నీటితో మునగడంతో కాలనీలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు ప్రభుత్వ అధికారులు తరలించడం జరిగింది. ఈ వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ హరి నారాయణ పర్యటించిన అనంతరం వరద బాధితులకు నిత్యవసర సరుకులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది ఈ నిత్యవసర సరుకులను తాసిల్దార్ సీతారామన్ అధ్యక్షతన ఎంపీపీ భాస్కర్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి యాదవ్ నాయకులు రమణ సుబ్రహ్మణ్యం వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శి సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను సాధించాలి

**- డీవైఈవో రఘురామయ్య**

**విశాలాంధ్ర -శ్రీకాళహస్తి:** విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను సాధించా లంటే చిన్న నాటి నుంచే తగిన పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని పుత్తూరు డీవైఈవో రఘురా మయ్య అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్‌పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల్లో గురువారం మండల స్థాయి విజ్ఞానమేళా నిర్వహించారు. ప్రారంభకులుగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సర్ సీవీ రామన్., అబ్దుల్ కలాం వంటి మేథావులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేందుకు విద్యార్థులు తగిన కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. ఉత్తమ ప్రదర్శనలుగా ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారిణి భువనేశ్వరి., పాఠశాల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ ఆర్కాడు శంకర్, ప్రధానోపాధ్యాయురాలు కత్తి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పాళెం సైదలికి డాక్టరేట్ ప్రధానం

**విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ పరిశోధక విద్యార్థి పాళెం సైదలికి డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు వర్శిటి పరీక్షల నియంత్రణ అధికారి ఎం. దామ్లా నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన అదే విభాగానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో తొండనాడు కథలు-పరిశీలన అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్శిటీకి సమర్పించినందుకు డాక్టరేట్‌ను ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. పాళెం సైదలి అనేక పరిశోధనా వ్యాసాలను వివిధ ప్రతికల్లో ప్రచురించారు. అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా ప్రతాలను సమర్పించారు. అనేక కథలను రాసి రెండు సంపుటాలుగా ప్రచురించారు. ఒక నవలను, అనేక కవితలను రచించారు.

## విజేతఇంగ్లీష్‌మీడియంస్కూల్లో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** తిరుపతి జాపాలి నేత్రాలయ వైద్యులు డాక్టర్ అరుంధతి పర్యవేక్షణలో విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలను గురువారం నిర్వహించారు. అలాగే ప్రతీ విద్యార్థి కంటి చూపు మెరుగుపరుచుకోవడం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. పిల్లలు పాలు, కేరట్, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని చెప్పారు. మన తాతల కాలంలో సరైన ఆహారం తీసుకోవడం వల్ల వారికి కంటి సమస్యలు వచ్చేది కాదని, కానీ మనం ఏది పడితే అది తినడం వల్ల కంటి చూపు సమస్య వస్తోందని తెలిపారు. కావున పిల్లలు పాలు, కేరట్, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఉమా సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగువారి కోసం పోరాడిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు

**విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:** తెలుగు వారి కోసం పోరాడిన మహా పురుషుడుఅమరజీవి పొట్టి శ్రీరాములు అని పులిచెర్ల గ్రంథాలయ శాఖ అధికారి రవీంద్రబాబు అన్నారు.కల్లూరు మినీ గ్రంథాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా జరిపి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీడీసీ నిర్వాహకుడు రెడ్డిహబీబ్. .మహమ్మద్.. మస్తాన్.. రాజశేఖర్, ఫయాజ్ పాల్గొన్నారు.

## వసతిగృహ విద్యార్థులకు ఎమ్మెల్యే చేయూత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని సమీకృత వసతి గృహంలో విద్యార్థులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు, వాటర్ బాటిల్స్, స్టీల్ ప్లేట్స్, నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహంలో పాదరక్షలు, నోటు పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా బియ్యపు మధు మాట్లాడుతూ... దాదాపు 20 సంవత్సరాలుగా జగన్ జన్మదిన వేడుకలను ఘన ంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగం గానే 50వ పుట్టినరోజు వేడుకలను ముందుగానే ప్రారంభించామని తెలిపారు. జగనన్న జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ బాలుర హాస్టల్, బాలికల ఎస్సీ హాస్టల్ నందు విద్యార్థిని విద్యార్థులకు తమవంతు సాయం చేశామని ఆయ న చెప్పారు. అలాగే శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలి పారు. 17న మెగా జాబ్ మేళా, 18న ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, సిరాజ్, నందా, చింతామణి పాండు, గోరా, మున్నా, శ్రీవారి సురేష్, ఫజిల్, తిరు కాల మల్లికార్జున గౌడ్, చంద్ర రాజు, పాలమంగళం రవి, జయరామయ్య, ప్రభా కర్, మధు, పసల కృష్ణయ్య, కళత్తూరు ముని రాజా, గఫూర్, బాబు, గాదిపాకుల కిరణ్, మునిరెడ్డి, అట్ల రమేష్, వల్లం గోపీ, హరి, సుమతి, సునీతా సింగ్, రుష్యేంద్రమణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవికి వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమరజీవి చిత్రపటా నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షులు జి .విజయకుమార్ మాట్లాడుతూ... అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం 56 రోజులు పాటు దీక్ష చేసి తుది శ్వాస విడిచా దన్నారు. ఆయన పోరాటం వలనే ఉమ్మడి మద్రాసు నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆయన వైశ్య సామాజిక వర్గానికి చెందిన వారైనా కులమతాల పట్టింపులు ఉండేటివి కావన్నారు. దళితులు నిమ్న జాతుల హక్కుల కోసం గళ మెత్తడంతో పాటు పలుమార్లు నిరాహార దీక్షలు చేపట్టారని చెప్పారు. అమరజీవి 1946-48 మధ్యకాలంలో దళితుల ఆలయ ప్రవేశానికి మద్దతుగా పలుమార్లు నిరాహార దీక్ష చేశారని ఆయన గుర్తు చేశారు. ఈయన నిరాహార దీక్ష వలన వారంలో ఒకరోజు దళితుల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలని నాటి మద్రాస్ ప్రెసిడెన్సీ ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. దీంతో అగ్రకులాలు ఆయనను దూరంగా ఉంచారన్నారు. అయినా ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడారన్నారు. విదేశీ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సంగ్రామంలో క్రియాశీలకంగా వ్యవహరించారని తెలియజేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 1952 డిసెంబర్ 15న తుది శ్వాస విడిచారన్నారు. ఈ ఘటనతో దిగివచ్చిన ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తామని డిసెంబర్ 19న ప్రకటించారన్నారు. మరుసటి ఏడాది అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, దశరథ ఆచారి, కంఠా రమేష్, మిన్నల రవి, డీ వీ నారాయణ, ఖాదర్ బాషా, రాంబాబు, గర్రప్ప శెట్టి, సుమతి, శ్రీలక్ష్మి, ప్రకాష్ నాయుడు, ప్రసాద రావు, కాసరం రమేష్, వజ్రం కిషోర్, బుజ్జి, ఆర్ముగం,మునిరాజాయాదవ్,దొరబాబు,కృష్ణమనాయుడు,యాదగిరి,వెంకటరమ ణ, ఎంఎస్ రెడ్డి, మోహన్ గౌడ్, గోవిందు, బషీర్, చాన్ బాషా పాల్గొన్నారు.

## గురుదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వెలసిన మేధా గురుదక్షిణామూర్తికి గురువారం సం దర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట స్వామివారి సన్నిధానం వద్ద కలశ ప్రతిష్ఠ ఏర్పాటు చేశారు. వినాయకపూజ, కలశ పూజ, పలు వైదిక క్రతువులను వైభ వంగా నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం గురుదక్షిణా మూర్తి స్వామికి పాలు, పెరుగు, పంచా మృతం, చందనం, నారికేళ జలాలతో స్వామివా రికి వైభవంగా అభిషేకం నిర్వ హించారు. అదేవిధంగా దక్షిణామూర్తి స్వామికి పలు రకాల సుగ ంధ, పరిమళ పుష్పాలు, స్వర్ణాభరణాలతో మేధా గురుదక్షిణా మూర్తిని శోభాయ యా నంగా అలంకరించి విశేష పూజలు చేశారు. ధూప దీప నైవేద్యాలు సమర్పి ంచారు. వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాలు పర్వతహారతి, చక్ర హారతి,కుంభ హారతి,మహా మంగళ హారతులు సమర్పి ంచారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## మండల స్థాయి విద్య విజ్ఞాన ప్రదర్శన

విశాలాంధ్ర - పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని జడ్పీ హైస్కూల్ నందు మండల స్థాయి విద్యా విజ్ఞాన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మండలంలో వివిధ ఉన్నత పాఠశాల నుండి 23 ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి మరియు జడ్పిటిసి నాన్న0 ప్రిస్కిలా హాజరయ్యారు. ఈవిధ స్కూలు నుంచి వచ్చిన విద్యార్థులకు విద్యా విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఐదు స్థానా లకు ఎంపిక చేయడం జరిగింది. వారిలో 1 జిహెచ్ఎస్ పెళ్ళకూరు కె హర్షవర్ధన్ 2 జడ్.పి.హెచ్.ఎస్ పాల్చూరు వి అభిలాష్ 3 జడ్పీహెచ్ఎస్ తలయపాడు కే శ్రీధర్ 4 జడ్పీహెచ్ఎస్ సరస్పంబేడు కే ప్రసాద్ 5 జడ్పీహెచ్ఎస్ చెంబెడు ఎల్ పరమేష్ వీరు ఐదుగురు మండల స్థాయి తరపున విజేతలుగా అనుమతి జరిగింది. ఎంఈఓ సిహెచ్ సుబ్రమణ్యం చేతుల మీదుగా బహుమతిని అందజే శారు. పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు చలం బాబు అధ్యక్షతన బహుమ తులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జయ జయ రావు, ఎంపీడీవో కే సురేష్ బాబు, ఎంఈఓ సిహెచ్ సుబ్రహ్మణ్యం, సైన్స్ ఉపాధ్యా యులు ఎస్ మునికృష్ణయ్య, పి రమణ, కే సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పత్రాల పంపిణీ పూర్తికావాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమంను త్వతగతిన పూర్తయ్యేలా చూడాలని, సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ అన్నీ జిల్లాల కలెక్టర్లను ఆదేశించగా జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి సంబందిత అధికారులతో మాట్లాడుతూ ఫిబ్రవరి చివరి నాటికి రెండవ దశ 92 గ్రామాలకు చెందిన వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ పూర్తి కావాలని ఆదేశిం చారు. గురువారం విజయవాడ సి.సి.ఎల్.ఏ కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో స్పెషల్ సి ఎస్ సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ డి.కె. బాలాజి, డి.ఆర్.ఓ. శ్రీనివాస రావు, ఎ.డి సర్వే జయరాజ్, తదితరులు వీడియో కాన్ఫెరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.సి. ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్, కోర్ట్ కేసులో పురోగతి, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ శాశ్వత జగనన్న భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమంను నిర్దే శించిన గడువులోపు పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పూర్తి చేసేలా సంబంధిత అధికారులతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కేటగిరి-4 కు గాను 17 ఓ.ఆర్.ఐ. లు అందాయని వేగవంతం చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో హక్కు పత్రాల పంపిణీ చేసిన గ్రామాలలో హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని, ఇంకా అవసరం ఉన్న హద్దు రాళ్ళ కొరకు ఎ.పి.ఎం.డి.సి. వారికి తగినంత ఇండెంట్ పెట్టి తక్కువ లేకుండా మెటీరి యల్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. రీ సర్వే ద్వారా పంపిణీ చేసిన హక్కు పత్రాలు ఎంతో ఖచ్చితత్వంతో కూడిన యాజమాన్యపు హక్కు ధృవీకరణ పత్రాలని వీటిపై ఎటువంటి అపోహలు ప్రజలలో కలగకుండా అవగాహన కల్పించాలని, సర్వేకు వెళ్ళే ముందు చుట్టుప్రక్కల భూముల వారికి నోటీసులు ఇచ్చి సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మ్యూటేషన్స్‌కోసం అందిన ధరఖాస్తులను పెండింగ్ లేకుండా పూర్తి చేసేలా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.

## టాస్క్ ఫోర్సులో అమరజీవికి ఘన నివాళి

విశాలాంధ్ర- తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సులో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ప్రత్యేకాంధ్ర కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసిన ఆయన 1952 డిసెంబరు 15న డిసెంబరున మరణించారు. టాస్క్ ఫోర్సు లోని సివిల్, ఏపీఎస్పీ, ఏఆర్, ఫారెస్ట్ అధికారులు అంజలి ఘటించారు.అంజలి ఘటించిన వారిలో సీఐలు చంద్రశేఖర్, బాలకృష్ణ, ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, అక్కౌంట్స్ ఆఫీసర్ సుబ్బారావు, ఆర్ఎస్ఐలు, ఎఫ్ ఆర్ ఓ లు, సిబ్బంది ఉన్నారు.

## ఎక్సాఫ్లూయెన్స్ ఎడ్యుకేషన్ విభాగం ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి, ప్రవాస భారతీయ సమ్మాన్ అవార్డు గ్రహీత డాక్టర్ కిరణ్ సి. పటేల్ గురువారం వర్శిటిలో ఎక్సాఫ్లూయెన్స్ ఎడ్యు కేషన్ విభాగాన్ని ప్రారంభించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ విద్యా విభాగం వెబ్ సైట్ ను ప్రారంభించగా కామర్స్, మేనేజ్మెంట్ అండ్ కంప్యూ టర్ సైన్స్ కళాశాల ప్రిన్సి పాల్ ఆచార్య ఎం. పద్మావతమ్మ బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అన్ని కోర్సులలో ఎక్సాఫ్లూయెన్స్ వంటి పరిశ్రమ భాగస్వామి ఆవశ్యకత గురించి వివరించారు. డాక్టర్ కిరణ్ సి. పటేల్ మాట్లాడుతూ దేశ యువతను నిర్మించడంలో కార్పొరేట్ రంగం ప్రాముఖ్యతను కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సా ఫ్లూయెన్స్ సీఈవో రవికిరణ్ ధర్మవరం, అమెరికాకు చెందిన మొంగోడీబీ డైరెక్టర్ ప్రసాద్ పప్లే, వైటల్ ప్రోబ్ సీఈవో బిల్లా భండారి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలపై చర్యలు తీసుకోండి

**వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ధర్నా**

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : వామపక్షావిద్యార్థిసంఘాల ఐక్య కార్యాచరణసమితి ఆధ్వర్యంలో స్థానిక సూళ్లూరుపేట కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం జరిగింది, కారణం శ్రీ చైతన్య పాఠశాలలో పిల్లల దగ్గర పుస్తకాల బండలను మోయిపించిన ఘటన అందరికి తెలిసినదే అయితే రెండు వారాలు గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం విద్యార్థిల తల్లి తండ్రులకు, విద్యార్థి సంఘ నాయకులకు అర్థం కానీ పరిస్థి, పాఠశాల యాజమాన్యం అధికారుల కళ్ళు కప్పి వ్యవహరిస్తున్నారా లేకుంటే యాజమాన్యల ముడుపులు స్వీకరించి అధికారులే కళ్ళు మూసుకొని నడుస్తున్నారా అనేది ప్రశ్న విధంగా మారింది, వెంటనే ఆ పాఠశాల పై చర్యలు తీసుకొనియోడలా జిల్లా స్థాయాలో చేలో కలెక్టరెట్ మరియు చేలో కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చి సూళ్లూరుపేట లో ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసమస్థలు విద్యార్థుల పై చేస్తున్న అన్యాల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, అలాగే ఈ అక్రమాలకు పచ్చ జెండా వుపుతున్న ప్రభుత్వ అధికారల ఆటలకూడా ముగిసేవిధంగా ధర్నాలు చెప్పడ్తామని వామపక్షవిద్యార్థి సంఘా లఐక్యకార్యచరణ సమితి గా హెచ్చరిస్తూ వున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లోకేష్, నియోజకవర్గ కార్యదర్శి తేరే. సూర్య, మండల అధ్యక్ష, కార్యదర్శిలు నాగరాజు, సుమన్. కిరణ్. సూళ్లూరుపేట మండల అధ్యక్షులు వరప్రసాద్,కార్యవర్గ సభ్యులు లీలామోహన్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరికోట యస్ఐగా మనోజ్‌కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూపర్డెంట్ పోలీస్ కార్యాలయం సాధారణ ట్రాన్ఫర్ లు నిమిత్తం,శ్రీహరికోట పోలీస్ స్టేషన్ నందు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ జిలాని వెంకటగిరి పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. లిపెళ్లకూరు మండలం పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మనోజ్ కుమార్ అక్కడ నుండి శ్రీహరికోట పోలీస్ స్టేషన్ కు బదిలీఅయ్యారు.శ్రీహరికోటఎస్సైగా బాధ్యతలుచేపట్టడంతో పలువురు ప్రముఖులు ,అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ప్రతి ఇంటికి సంక్షేమపథకాలు

విశాలాంధ్ర-కోట: రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుండి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని గూడూరు ఎమ్మెల్యే కోటమండలం కొక్కుపాడు సచివాలయ పరిధిలోని గ్రామాలలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని లబ్దిదారులు పొందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిస్తూ అన్నివర్గాల ప్రజల మన్ననలతో పాలన సాగిస్తున్నాడని అటువంటి మంచినాయకునికి ప్రజలందరూ మద్దతు పలకాలనికోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంపత్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి ఎంపీటీసీలు హిమబిందు,మొబీన్ భాష, నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డి,నరమాల రమణయ్య, ఎంపీడీవో భవాని,ఎమ్ఈఓ వెంకట సునీల్,పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణంలో గురువారం సాయంత్రం స్థానిక బ్రేక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఆకస్మికంగా వాహనాల తనిఖీ నిర్వహించారు,విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులను తనిఖీ చేశారు, వాటి పత్రాలను ఆయన క్షున్న ంగా పరిశీలించారు, అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా అధిక సంఖ్యలో విద్యార్థులను తరలిస్తున్న ఆటోలను కూడా తనిఖీ చేసి ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ నిబంధనలు గురించి తెలియజేస్తూ హెచ్చరించారు,ఈ సందర్భముగా అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహ నాలకు ఉండాల్సిన పత్రాలను గురించి వాహనాల నిబంధనలను గురించి తెలియజేసారు, వాహనం తో పాటు రిజిస్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, పన్నుచెల్లింపు రసీదు, పొల్యూషన్ అండ్ కంట్రోల్ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు, డ్రైవర్ ఫోటోను తప్పనిసరిగా బస్సులో ఏర్పాటు చేయాలనీ,అద్దాలకు గ్రిడ్ అమర్చాలి,చిన్నారులు ఎక్కేందుకు మెట్లు కిందవరకు ఏర్పాటు చేయాలి,డ్రైవర్‌కు కనీసం ఐదేండ్ల అనుభవం ఉండాలి. 60 ఏండ్ల వయసు మించకుండా చూసుకోవాలి. తప్పక కంటి పరీక్షలు జరిపించాలి,బస్సు డ్రైవర్‌కు స్కూల్ యాజామాన్యం హెల్త్‌కార్డు ఇప్పించి.. ప్రతి మూడు నెలలకోసారి వైద్యపరీక్షలు చేయించాలి. డ్రైవర్ లైసెన్స్‌ను స్కూల్ యాజమాన్యం తప్పక తనిఖీ చేయాలి. డ్రైవర్ వివరాలను పేరెంట్స్ కమిటీకి అప్పగించాలి.సురక్షిత ప్రయాణం కోసం అటు డ్రైవర్‌కు.. ఇటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి,ప్రతి బస్సులో విద్యార్థులకు అటెండెన్స్ తీసుకోవాలి,పది బస్సులకు ఒక అదనపు బస్సును ఏర్పాటు చేసుకోవాలి.ప్రతి బస్సుకు ఎడమ వైపు, వెనుక స్కూల్ పేరు, చిరునామా, ఫోన్ నెంబర్లు రాయాలి,ప్రతి నెల స్కూల్ ప్రిన్సిపాల్, పేరెంట్స్ లికమిటీ తప్పనిసరిగా బస్సులను తనిఖీ చేయాలి,బస్సు నిర్వహణపై రిజిస్ట్రర్ ఏర్పాటు చేయాలి. డ్రైవర్ వద్ద ఫిర్యాదు పుస్తకం ఉండేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలి.బస్సుల్లో అత్యవసర ద్వారాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, సైడ్ అద్దాలు ఉండేలా చూసుకోవాలి పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదు, బస్సుకు సంబంధించి బ్యాటరీ, వైపర్స్, రెండువైపులా ఇండికేటర్లు పని చేసేలా చూసుకోవాలి బస్సులకు తప్పక పసుపు రంగు వేయాలి, స్కూల్ బస్సుల్లో ఈ నిబంధనలు పాటించాల్సిందే నని లేకుంటే వారి పై చట్టపరమైన చెర్యలు ఉంటాయని ఆయన తెలియజేసారు.

# విశాలాంధ్ర తిరుపతి జిల్లా

## సహకార బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- సత్యవేడు డిసిసి బ్యాంక్ మేనేజర్ తేజస్వి**

విశాలాంధ్ర- సత్యవేడు: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతనంగా ప్రవేశపెట్టిన సహకార బందు పథకాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు డిసిసి బ్యాంక్ మేనేజర్ తేజస్వి కోరారు.గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సహకార బందు పథకానికి సంబంధించి డిపాజిట్ స్వీకరణ డిసెంబరు 16 నుంచి 31 వరకు కొనసాగుతుందన్నారు.555 రోజులు ఈ పథకం కాల పరిమితిగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఈ పథకంలో కనిష్ట డిపాజిట్ వెయ్యి రూపాయలు పైనే స్వీకరించడం జరుగుతుం దన్నారు.డిపాజిట్ చేసిన వారికి సాధారణ ఖాతాదాలకు 7.25 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్కు 8 శాతం వడ్డీ చెల్లించడం జరుగుతుం దన్నారు.అలాగే సహకార బందు పథకంలో రీ ఇన్వెస్టెంట్ పథకం డిపాజిట్లపై సాధారణ వడ్డీ 7.70 శాతం, సీనియర్ సిటిజన్ కు 8.54 శాతం చెల్లిస్తామ న్నారు.పైగా ఖాతాదారుల డిపాజిట్లపై డిఐసిజిసి ఇన్సూరెన్స్ రక్షణ కూడా ఉంటుందని ఆమె చెప్పా రు. అందువల్ల సహకార కేంద్ర బ్యాంకులో పొదుపు చేసుకొని వాణిజ్య బ్యాంకులు కంటే అదనపు వడ్డీ పొందాలని ఆమె కోరారు.ఈ సదవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. మరిన్ని వివరాలు కోసం సత్యవేడు కేంద్ర సహకార బ్యాంకు అధికారులను సంప్రదించాలన్నారు.

## అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : నాడు-నేడు పనుల కింద మంజూరయిన అంగన్వాడీ కేంద్రం తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని సూళ్లూరు 9వా వార్డ్ పరిధిలోనీ అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి మంగళవారం సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమ ంత్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాడు నేడు కింద ప్రభుత్వ స్కూల్స్ నూ అభివృద్ధి చేసి, విద్యార్థులకూ నాణ్యమైన చదువు పాటు,ఇంగ్లీష్ మీడియం చదువు అందిస్తున్నారు.అలాగే చంటి పిల్లలకూ అంగన్వాడీ కేద్రంలపై కూడ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం దృష్టిసా రించిది.అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కింద నిధులు మంజూరు చేసిందన్నారు .శాసనసభ్యులు కృషితో సూళ్లూ రుపేట పట్టణంలో అభివృద్ధితో పాటు, అంగన్వాడీ కేద్రంలను, నాడు నేడు కార్యక్రమం కింద అనుమతి తీసుకొచ్చారాన్నారు.ఈ కార్యక్రమం సూళ్లూరు పేట పట్టణ అధ్యక్షులు కలత్తూరు శేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ కదూరు లక్ష్మమ్మ,శరత్గౌడ్, సన్నారెడ్డి సౌజన్య, వైస్సార్సీపీ నాయకుడు మోహన్ రాజారెడ్డి, సూళ్లూరు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ రాజారెడ్డి పుట్టినరోజు వేడుకలను మున్సిపల్ చైర్మన్ దబ్బలశ్రీమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ని కట్‌చేసి మోహన్‌రాజారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## అమరజీవికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - వెంకటగిరి : తెలుగుదేశం రాష్ట్ర పార్టీ, శ్రీ బాలాజీ జిల్లా వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మరియు ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయి పటేల్ వర్ధంతి సందర్భంగా వెంకటగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయములో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. మాజీ వెంకటగిరి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంకు ఆనంద్ గారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన మహా పురుషుడు ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆమరణ నిరాహార దీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తిరుపతి పార్లమెంటు ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి చలపతి మాట్లాడుతూ కష్ట సమయంలో దేశ సమగ్రత కోసం పాటుపడిన మహానీయుడు తన ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఐక్యంగా చేసిన ఉక్కుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ కార్యక్రమంలోమాజీ టౌన్ అధ్యక్షులు మంకు ఆనంద్ గారు 9వ వార్డు ఇన్చార్జి భాస్కర్ రెడ్డిమాజీ కౌన్సిలర్ కొప్పరపు చెంగారావుతిరుపతి పార్లమెంటు ఏసి సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాపూర్ సుధాకర్తిరుపతి పార్లమెంటు ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి చలపతితిరుపతి పార్లమెంటు ఏసి సెల్ ఉపాధ్యక్షులు మచ్చల వేణు దాసరి గోపాల్ షేక్ రఫీ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బెటాలియన్లో అమర జీవికి నివాళులు

విశాలాంధ్ర - వెంకటగిరి : 9వ బెటాలియన్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం జరి గింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కమాండెంట్ అరుణ్ బోస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ సత్యంనాయుడు ఏవో చంద్రమౌళి గారు డాక్టర్ భాస్కర్ రెడ్డి ఇతర ఆఫీసర్స్, ఆఫీస్ స్టాఫ్ - మెన్ అందరు పాల్గొన్నారు.

## కార్మికులకు మున్సిపల్ కాలనీ ఇవ్వాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ ఈ ఉదయం మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కాలనీ న ఇవ్వాలి అనే వినాదంతో కార్మి కులకు వెంకటగిరి పట్టణంలో ఇవ్వాలని అన్నారు అదేవిధంగా 2016 జీవో నెంబర్ 151 ప్రకారం 9 నెలలు హరియర్స్ ఇవ్వాలి ఈపీఎఫ్ బకాయిలు మున్సిపల్ కార్మికుల ఖాతాలోకి వెంట నే జమ చేయాలని ఆయన మాట్లాడారు పీహెచ్ కాంట్రాక్ట్ కార్మికులకు చేతికి బ్లౌజులు మాస్కులు చెప్పులు బట్టలు కొబ్బరి నూనె ఇవ్వాలి అన్నారు కార్మికులు వర్షములో కూడా పనిచేయుటకు రైన్ కోట్స్ ఇవ్వాలి అన్నారు గతంలో కార్మిక సమస్య లపై కమిషనర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారు ప్రస్తుత కమిషనర్ గంగా ప్రసాద్ కార్మికుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి న్యాయం చేస్తారని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో కార్మికులు. మనీ రాజా. పులి రవి.అశోక్. సుబ్బయ్య. కందప్పా. సురేష్. పెంచల య్య. నరేష్. శ్రీను.శివ రాజాపాల్గొన్నారు.

## మౌలానా ఆజాద్ పెలోషిప్స్‌ను యధా విధిగా కొనసాగించాలి

**- ఏఐఎస్ఎఫ్**

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: దేశంలో మౌలానా ఆజాద్ పెలోషిప్స్ ను యధా విధిగా కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బీజేపీ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాధాలు చేస్తూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాల యంలోని వామన రావ్ భవన్ ముం దు ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్ కుమార్, బండి చలపతి మాట్లాడు తూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రెండవ సారి వచ్చిన తర్వాత విశ్వవిద్యాలయాల్లో మైనారిటీ విద్యార్థుల పట్ల చిన్న చూపు చూస్తొందని, అందులో భాగంగానే ఎప్పటి నుంచో వున్నా మౌలానా ఆజాద్ ఫేలో షిప్ ను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. దీని వల్ల మైనారిటీ వర్గాల విద్యార్థులు పీహెచ్‌డీచదువుకుదూరం అవుంతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం దేశం లో రాజకీయా కుట్రే నని విమ ర్శించారు. మౌలానా ఆజాద్ పీహెచ్‌లోషిప్ ను కొనసాగించక పోతే ఉద్యమ్మని దేశావ్యా ప్తంగా ఉద్రుతంచేస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ చిన్న, ప్రవీణ్, సుందర్, వినయ్, ఓంరాజ్, ప్రసాద్, మహిళా నాయకులు మానస, గ్రేస్, శివాని ,యూనివర్సిటీనాయకులుచంద్రనాయక్,ఉదయ్,సురేంద్ర,గిరి,విద్యార్థిని,విద్యార్థులుపాల్గొన్నారు.

## రేపు మండల సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 17వ తేదీ శనివారం ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తరుణాక్షరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సర్వ సభ్య సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

## ఇద్దరు టీచర్ల మెడలో బంగారు సరుడు లాక్కెళ్ళిన దొంగలు

విశాలాంధ్ర- ఓజిలి: మండలంలోని వెంకటరెడ్డి పాలెం పంచాయతీ వాగాటి వారి కండ్రిగ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ పద్మ , అదేవిధంగా అంగన్వాడి పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న సరస్వతి లు రోజువారి లాగానే పాఠశాలలకు వెళ్లి విధులు నిర్వహిస్తుండగా గురువారం మధ్యాహ్నం స్కూటర్ పై ఇద్దరు వ్యక్తులు హెల్మెట్ వేసుకొని అంగన్వాడి స్కూలు లోనికి ఒకరు మరొకరు పాఠశాల లోనికి ప్రవేశించి కత్తులు చూపించి అరిస్తే చంపుతామంటూ బెదిరించడంతో భయపడిపోయిన టీచర్ల మెడలో నుంచి బంగారు సరుడలను దొంగలు లాక్కెళ్ళినట్లు మండల విద్యాశాఖ అధికారిని శైలజ తెలిపారు. ఈ విషయంపై ఓజిలి ఎస్ఐ ఆదిలక్ష్మి సంఘటన స్థలానికి చేరుకొని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక కుటుంబాలను గుర్తించండి

**- వలంటీర్లకు అధికారుల ఆదేశం**
**- అత్యంత రహస్యంగా సర్వే**

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్ర ప్రభుత్వం వింత విధానాలకు శ్రీకారం చుట్టింది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక కుటుంబాలను గుర్తించే బాధ్యత గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పనిచేసే వలం టీర్లకు అప్పగించింది. కుటుంబాల వారీగా సర్వే చేయించి నివేదిక తెప్పించుకుంటోంది. ఈ సర్వే అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సర్వే పూర్తి చేసి అధికారులకు నివేదికలు కూడా ఇచ్చేశారు. రాజకీయ పార్టీలు చేయాల్సిన పని ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతున్న వలంటీర్లచే అధికారులు చేయించడం విమర్శలకు దారి తీస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మా రారు. మహిళలకు రక్షణ కరువైంది. ప్రశ్నించే వారిపై పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు బనాయి స్తున్నారు. వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు వేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును దుర్వి నియోగం చేస్తున్నారు. ఎక్కడ చూసినా భూ కబ్జాలు పెరిగి పోయాయి. ఇక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. సాగునీటి ప్రాజెక్టుల పనులు ఒక్క అంగుళం కూడా ముందుకు కదలలేదు. కొత్త పరిశ్రమల ఊసేలేదు. దళిత, గిరిజన, బలహీన వర్గాలకు గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక్క పైసా ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలతో ఇళ్ళు నిర్మించుకోలేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక రైతులకు రైతు భరోసా తప్ప మిగిలిన రాయితీలు మొత్తం రద్దు చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదు. ఇక దళిత, గిరిజన, బలహీన వర్గాలకు గత ప్రభుత్వం ఇచ్చిన అనేక సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. నవరత్నాలు తప్ప మిగిలిన సంక్షేమ పథకాల ఊసే కనిపించడం లేదు. వివిధ రకాల నిబంధనలు పెట్టి నవరత్నాలు కూడా అర్హులకు అంద కుండా ప్రభుత్వం చేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా వారిని ఇబ్బందు లకు గురిచేస్తోంది. ధరలు విపరీతంగా పెంచేశారు. ఇలా చేస్తుండటంతో జగన్ సర్కారుపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా పెరుగుతోంది. జగన్ పాలన ప్రారంభమై ఇప్పటికే మూడన్నరేళ్లు దాటాయి. మరో పదహారు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రభుత్వంపై మరింత వ్యతిరేకత పెరగక మునుపే జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక, అనుకూల కుటుం బాల జాబితా సిద్ధం చేస్తున్నారు. ఈ బాధ్యతను వలంటీర్లకు అప్పగించారు. వారికి ప్రభుత్వమే ప్రశ్నావలి తయారు చేసి ఇచ్చింది. ప్రభుత్వ పథకాలపై వారు సంతృప్తిగా ఉన్నారా..? అసంతృప్తిగా ఉన్నారా..? వారు ఏరాజకీయ పార్టీకి అనుకూలంగా ఉన్నారు.. ప్రభుత్వ తీరు ప్రజలు ఏమనుకుంటున్నారు..? ఇలాంటి ప్రశ్నలు వారికి పంపారు. వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటే సరే. వ్యతిరేకంగా ఉంటే వారిని నయానా... భయానా ఎలా లొంగదీసు కోవాలో కూడా వలంటీర్లకు అధికార పార్టీ నేతలు... కొందరు అధికారులు సూచనలు ఇస్తున్నారు. వారు లొంగకపోతే అర్హులైనా సరే ఏదో ఒక కారణం చూపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేయాలని ఆదేశించారు. తమ మాట ఖాతరు చేయ కపోతే విధుల నుంచి తొలగిస్తామని వలంటీర్లను బెదిరిస్తున్నారు. అధికారులు ఇలా హెచ్చరికలు చేస్తుం డటంతో వలంటీర్లు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయ డానికి ఏర్పాటు చేసిన వలంటీర్ల వ్యవస్థను అధికార పార్టీ వైసీపీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిం చుకుంటుడం విమర్శలకు తావిస్తోంది. ఇక ప్రభుత్వ వ్యతిరేకుల జాబితా సిద్ధం చేస్తుండటంతో ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఇలాంటి సర్వే నిర్వహించలేదని ప్రజలు అంటు న్నారు. ప్రభుత్వ వ్యతిరేకులను ఇబ్బంది పెట్టడానికే అధికార పార్టీ నేతలు, కొంతమంది అధికారుల ఇలా చేస్తున్నారనివారువాపోతున్నారు.ప్రజలపైప్రభుత్వంకక్షసాధింపు ధోరణి మానుకోవాలని వారు కోరుతున్నారు.